# అద్దె వాటా

"నమస్కారమండీ! ఈ యింటి యజమాని తమరేనాండీ?"

"అవును. నేనే నావల్ల మీ కేం కావాలి?"

"నేను ఈవూళ్ళో బ్యాంకీలో పని చేస్తున్నాను. ఈ వూరు ట్రాన్స్‌ఫరయి అప్పుడే నాల్గుమాసాలు కావస్తోంది. ఇంతవరకు ఎక్కడా యిల్లు దొరకలేదు. నానా బాధలు పడుతున్నాను. భార్యాబిడ్డల్ని పుట్టింట వదిలేసి వచ్చాను. ఈ విధంగా ఎన్నాళ్లు అవస్థపడాలో అర్థం కావడం లేదు ప్రస్తుతం ఆఫీసులోనే ఒక గదిలో వుంటున్నాను. హోటల్లో భోజనం. ఈ రోజుల్లో హోటల్ భోజనం సంగతి మీకు తెలుసును ఆఫీసులో గుమాస్తాలకి, స్నేహితులకి అనేకమందికి చెప్పి వాకబు చేయిస్తున్నాను, ఎక్కడైనా యిల్లు దొరుకుతుందేమోనని, యింతవరకు ఎక్కడా దొరకలేదు ఈరోజు ప్రొద్దున్నే తెలిసింది మీ యింటివిషయం కొత్తగా మీరు యిల్లు కట్టుకున్నారని, ఇంత పెద్ద యిల్లు మీ కుటుంబానికి యెక్కువని, మేడమీద వాటా అద్దె కివ్వడానికి మీకు వీలవుతుందని విన్నాను. వెంటనే పరుగెత్తుకొచ్చాను. మీరు మరి ఎట్లాగైనా వీలు చేసుకొని ఆ వాటా నాకు యిప్పించాలి" అని దీనంగా వేడుకొన్నాడు, వచ్చిన పెద్దమనిషి.

ఇంటి యజమాని కొంచెం విసుగు చెందినట్లభినయించి వచ్చిన పెద్దమనిషి సూటు, బూటు, హేట్ కేసి ఒకసారి పరకాయించి చూశాడు. "అబ్బే! మా యింట్లో ఎక్కడా ఖాళీ వుండదండీ! బోలెడంత కామాటం, పిల్లాజెల్లాతో మాకే యిరుగ్గావుంటే యింకొ అద్దెకు గూడానా వీలుపడదు. క్షమించాలి మాయిల్లు అద్దె కిస్తారని మీ కెవరు చెప్పేరోగాని, అది వట్టి అబద్ధం. మీరు ఎక్కడైనా మరో యిల్లు చూసుకోండి" అన్నాడు. యింటి యజమాని

'మరి మీ రిట్లా తోసేస్తే కుదరదు ఏదో విధంగా నన్ను గట్టెక్కించాలి మీ వుపకారం మరచిపోను చాలా అవస్థ పడుతున్నాను.' అని మరీ దీనంగా ప్రార్థించాడతను.

'ఏం చెయ్యమంటారు చెప్పండి మీరు అవస్థపడుతున్న మాట నిజమే! కాని యిల్లు అద్దెకిస్తే నేను చాలా యిరకాటం పడిపోతానని ఆలోచిస్తున్నాను. మరి మీ పేరు?"

"నా పేరు పి కె రావు. అసలు మేడ మీద వాటాలో యెన్ని గదులున్నాయి?" అని అడిగాడతను.

"మూడు గదులు, ఒకసావిడి, వంట యిల్లు, బాత్ రూమ్, దానికి కావలసిన హంగులన్నీ వున్నాయ్. మొన్ననే ఒకాయనవచ్చి నెలకు వందరూపాయిలు అద్దె, అద్దెతో నిమిత్తంలేకుండా, యెగ్రిమెంటు వ్రాసేటప్పుడు లోపాయికారిగా వెయ్యి

రూపాయిలు, ముట్టచెప్పుతానని, ఆ వాటా తనకియ్యమని బ్రతిమాలేను. అయితే నా ఇబ్బంది పడతానని నే ఒప్పుకోలేదు"

"మీరట్లా అంటే యెట్లా చెప్పండి. ప్రస్తుతంలో నేనెంత డబ్బయినా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా వున్నాను, యిల్లు దొరికితే, నాకు సౌఖ్యం ప్రధానంగాని డబ్బుతో నిమిత్తం లేదు."

**శ్రీ ఆర్. రాధాకృష్ణ**

ఈ మాటలకి లోపల సంతోషిస్తున్నా, పైకిమాత్రం విచారంగా నే, "నేనూ, అలోచిస్తున్నానండీ! ఏ విధంగానైనా మీకు సహాయం చేద్దామని. కాని..." అనియింకా యేమో చెప్పబోతున్నాడు యింటి యజమాని. మధ్యలో అతను "మీరింక అధ్యాంతరం చెప్పవద్దు. ఆయనెవరో నెయ్యి రూపాయిలిస్తానన్నారని చెప్పారు. నేను పదిహేనువందలిస్తాను. పైవాటా నాకు ఖాయం చేసెయ్యండి. నెలకు వందరూపాయిలు అద్దెయిస్తాను. ఒక నెల అడ్వాన్సుగా యిప్పుడే యిచ్చేస్తాను. మరి మీరు కాదు చెప్పకండి. ఇదిగో సొమ్ము" అని జేబులోంచి నోట్లకట్ట పైకి తీసి లెఖపెట్టి పదహారువందల రూపాయలు చేతిలో పెట్టేను సి. కె. రావు.

ఇంటి యజమానికి ఆశ్చర్యం వేసింది. ఆ వాటామీద యింతసొమ్ము వస్తుందని అతను కలలో కూడా అనుకోలేదు. పదిహేను వందల రూపాయిలు నోట్ల పుణ్యాన వచ్చాయి. అద్దె కూడా చాల ఎక్కువే! యింతకంటే ఎక్కువ ఎప్పటికీ రాదు. ఈ తరుణం పోగొట్టుకోగూడదనుకొన్నాడు యింటి యజమాని. పదహారు వందలూ పుచ్చుకొని యినప్పెట్టెలో పెట్టి, తిరిగి వచ్చి కాగితం కలం తీసికొని, వందరూపాయిలకు అద్దె నిర్ణయించుకొన్నట్లు, ఒక మాసం అద్దె యడ్వాన్సుగా ముట్టినట్లు రసీదు వ్రాసి, రావు చేతిలో పెట్టేడు.

"మీ మేలు ఎన్నటికీ మర్చిపోలేను. మావాళ్ళు రాగానే మంచిరోజు చూచుకొని ప్రవేశిస్తాను." అని చెప్పి రసీదు జాగ్రత్తగా మడిచి జేబులో పెట్టుకొని "నమస్కారం. వెళ్లి వస్తానండీ!" అని వెళ్లిపోయాడు. ఇంటి యజమాని సంతోషానికి మేర లేదు.

మధ్యాహ్నానికి, యింకొకాయన అద్దె యిల్లుకోసం వచ్చాడు. యజమాని "యిల్లు ఖాళీ లేదు. ప్రొద్దున్నే అద్దెకిచ్చేశాను. క్షమించాలి" అన్నాడు. కాని వచ్చిన మనిషి వొదిలిపెట్టలేదు. "మీరు నాకు సాయంగా వినాలి. మీ యింట్లో వాటా అద్దెకున్నదని తెలిసి మా బ్యాంకు యేజంటు గారు పంపారు నన్ను. ఇల్లు దొరక్క చాలా బాధపడుతున్నాడాయన. ఇంటి కోసం యెంత డబ్బయినా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా వున్నాడు. నాకు రెండు వేలిచ్చి పంపారిప్పుడు. ఈ రెండు వేలు మీకిచ్చి మీ మేడమీది వాటా వారికే ఖాయం చేసుకొని రమ్మన్నారు. నెలకు నూటయాభై రూపాయిలు అద్దె యిస్తారనికూడా చెప్పమన్నారు. మీరు ఏదో విధంగా, ఆయనకి యీ సహాయం చేయాలి. మీ యిల్లు అద్దె కివ్వడంవల్ల ఆయనకే కాకుండా నాకూడా

## ★ అద్దె వాటా ★

చాల సహాయం చేసినవారవుతారు. ఇల్లు ఖాయం చేస్తే నాకూడా యేదో ప్రమోషను యిస్తారు " అని ప్రాధేయపడ్డాడు.

ఇంటాయనకి ముచ్చెమటలు పోశాయి. కొంచెం తేరుకొని విచారంగా "అయ్యో! యీవాళ ప్రొద్దున్నే యిచ్చేశానండీ! మీ ఆఫీసరుగారి సంగతి ఏమాత్రం తెలిసినా ఆపుచేసేవాణ్ని. ఇప్పుడింకేమీ లాభం లేదు. చెయ్యి జారిపోయింది." అన్నాడు.

'యేదైనా వీలుగావుంటే మా బ్యాంకుకి ఫోను చేయండి" అని ఫోను నెంబరు యిచ్చి వెళ్ళాడు.

ఇంటికామందు కేమీ పాలు పోలేదు.

ఒక్క రెండుగంటల తేడాలో మించిపోయింది. వ్యవహారం అట్లాగే ఆలోచిస్తూ కూర్చుండిపోయాడు సాయంకాలం మళ్ళీ రావుగారు ఆ యన్నికలు సుకోడానికొచ్చాడు. అంతటి నిరుత్సాహంలోనూ, యింటాయన ముఖంలో యింకా యేదో ఆశ మాత్రం కనిపిస్తూనే వుంది.

రావు జాలిగా "పంతులుగారూ! మీరు నాకో సాయం చేయాలి. మీతో మాట్లాడినవెంటనే ఆఫీసుకు వెళ్లాను. ట్రాన్స్ఫర్ ఆర్డరు వచ్చింది. అందువల్ల నేను మీ యింట్లో వుండే అవసరం తీరిపోయింది. దయచేసి నా పదిహేనువందలు వాపసు యిప్పించాలి, ఎడ్వాన్సుగా యిచ్చిన ఒకనెల అద్దెవదిలేస్తాను సొమ్ము అడగటానికి చిన్నతనంగావుంది. అనుకోకుండా వచ్చింది ట్రాన్స్ఫరార్డరు"అని ప్రాధేయపడ్డాడు.

ఇంటి యజమాని ముఖం తామరపద్మంలా ఒక్కసారి వికసించింది. తన అదృష్టానికి తానే సంబరపడ్డాడు అయినా, పైకి అట్టే కనుపడనియ్యకుండా వెంటనే యినప్పెట్టి తీసి పదిహేను వందల రూపాయిలు రావు చేతిలో పెట్టి, యడ్వాన్సు వందరూపాయిలు వదిలేసినందుకు లోలోపల సంతోషించాడు. రావు సొమ్ము తీసికొని వెళ్లిపోయాడు.

ఇంటాయన వెంటనే ఫోన్ చేశాడు బ్యాంకుకి. మధ్యాహ్నం ఆయనతో మాట్లాడిన గుమాస్తా ఫోన్‌దగ్గరకొచ్చి "ఎవరండీ! మాట్లాడుతున్నది" అన్నాడు ఫోనులో "మధ్యాహ్నం మీ బ్యాంకు యేజంటుగారు యిల్లు కావాలని కబురుచేశారు ."

"ఆ......అవును. నేనేనండీ మీదగ్గర కొచ్చింది. ఏం జరిగింది!"

"వాటా ఖాళీగానే వుంది. వెంటనే మీరు చెప్పినప్రకారం సొమ్ము పంపి ప్రవేశించమని చెప్పండి."

"మా ఏజంటుగారు నాకంటే ముందరే మీదగ్గరకొచ్చి ఒకనెల అద్దె వంద రూపాయిలు యడ్వాన్సుగా యిచ్చి యిల్లు ఖాయం చేసుకొన్నారుటనే! మీరు రసీదు కూడా వ్రాసి యిచ్చారుటగా!" ఇంటి యజమాని గాబరా పడుతూ "మీ ఏజంటు పేరు?"

"మిస్టర్. పి. కె. రావు."

వెంటనే ఫోను పెట్టేసి కుర్చీలో అక్క కూలబడ్డాడు, యింటి యజమాని. సొమ్ము పదిహేనువందలు వాపసుచేస్తూ, అక్క యడ్వాన్సు రసీదు అడిగి తీసికోవడం మర్చిపోయాడు. మొదటినెల అద్దె వంద రూపాయలు ముట్టినట్లుగా రసీదు వ్రాసి యిచ్చాడు. కొంపమునిగింది—

మర్నాడు రావుగారు సామానుతో వచ్చి మేడమీద వాటా ఆక్రమించుకొన్నాడు. ఇంటాయన ఏమీ మాట్లాడలేదు, నోట్లో కరక్కాయ పడ్డంత పనైంది. ★

---

సినిమా స్టూడియోలో వినిపించిన ఒక సంభాషణ.

ఒక తార దాని మొఖం అంత అందవికారంగా వుంటుంది కదా? దానికి అన్ని బుకింగులు ఎలా వస్తున్నాయో?

రెండో తార: వులిపిరి బట్టలు మోజు అయిన యీ రోజుల్లో మొఖం ఎలా వుంటే ఎవరికి కావాలి?

* * *

ఆర్థికమాంద్యం ప్రవేశించిన యిటీవలి కాలంలో ఒకానొక సినిమా స్టూడియోలో పబ్లిసిటీడిపార్టుమెంటు వారికి స్టూడియో యజమాని వద్దనుంచి హఠాత్తుగా క్రింది విధంగా ఒక తాఖీదు వచ్చింది.

"మీరు కైంకర్యం చేసే బాపతు వస్తువుల విషయంలో కూడా సగానికి సగం పొదుపు చేయటం అలవాటు చేసుకోండి.

---


# అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు, ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)



## శ్రీమదాంధ్ర మహాభారతము.

ఉద్యోగపర్వము

వెల రూ 1-0-0

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1